క్లుప్తంగా

ఎన్నికలకు సహకరించాలి



తొర్రూరు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సక్రమంగా జరిగేలా అందరూ సహకరించాలని ఆర్డీఓ గణేష్ కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా తయారీ తుది దశకు చేరుకోవడంతో పార్టీల సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించారు.

గణిత ఫోరం కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ గణిత ఫోరం జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సతీష్ సోమవారం తెలిపారు. టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు తాడూరు మాధవాచారి, ప్రధాన కార్యదర్శి దుబ్బాక శ్రీధర్ రెడ్డి, కోశాధికారి రామసహాయం శ్రీధర్ రెడ్డిలను ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మిరియాల సతీష్ రెడ్డి, కాసం శ్రీనివాసరావు, విలిదె సురేష్, ఉపాధ్యక్షుడు మద్ది లింగమూర్తి, చీకటి ఉపేందర్, మహిళా ఉపాధ్యక్షులు సునీత, గౌరవ అధ్యక్షుడు సోమయ్య, టాలెంట్ టెస్ట్ కన్వీనర్స్ పురుషోత్తం గౌడ్, ప్రసాద్, ఇందిరా అకాడమీక్ కోఆర్డినేటర్స్ సదయ్య, దుర్గాప్రసాద్, శ్రీవాణిలను ఎన్నుకున్నారు.

రూ.20వేల చెక్కు అందజేత



గార్ల: ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి(ఐఏఎస్) ఆదేశాల మేరకు వరంగల్ టీజీ ఎన్పీడీసీఎల్ ఉద్యోగుల చారిటబుల్ ట్రస్ట్ నుంచి జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ నరేష్ గార్లలోని బంజారా సేవా సమితి అనాథ పాఠశాల యాజమాన్యంకు సోమవారం రూ.20వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డీఈ విజయ్‌కుమార్, ఎస్ఏఓ రమాదేవి, ఏడీఈ రమేష్, ఏఈ మహేంద్రబాబు పాల్గొన్నారు.

నిరసన

నెహ్రూసెంటర్: మానుకోట అభివృద్ధికి గత ప్రభుత్వం ప్రకటించిన నిధులు రాలేదు, అభివృద్ధి జరగలేదని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి విమర్శించాడు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి వైఫల్యాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మోకాళ్లపై నిలబడి సోమవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో కుమార్, నవీన్, వెంకన్న, శ్రావణ్, జ్ఞానేశ్వర్, నాగార్జున, సత్యం పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా చూడాలి

మహబూబాబాద్: హోలియా దాసరి కులస్తుల కుల ధృవీకరణ సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని హోలియ దాసరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట అంబరీష, జిల్లా అధ్యక్షుడు దానబోయిన లక్ష్మీనారాయణ కోరారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కృష్ణవేణిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాలకృష్ణ, సమ్మయ్య, ఉపేందర్, రాంబాబు, ఉదయ్‌కుమార్, రాములు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

పెద్దవంగర: కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా కొనసాగించాలని జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని చిట్యాల గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను పరిశీలించి పలు సూచనలు చేశారు. సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈనెల 23వ తేదీ వరకు సర్వే కొనసాగుందన్నారు.

విజయవంతం చేయాలి

కొత్తగూడ: ఆదివాసీ హక్కుల కోసం తుడుందెబ్బ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి అన్ని ఉమ్మడి జిల్లాల్లో నిర్వహించ తలపెట్టిన సదస్సులను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పిలుపునిచ్చారు. సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంజీవ్, జంపయ్య, విజయ్‌కుయార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన గుర్రం సంజయ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి గ్రామానికి చెందిన పృథ్వీ యూత్ క్లబ్ ప్రతినిధులు సోమవారం ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు అందించాడు.

విద్యార్థిని అదృశ్యం

ఖమ్మం అర్బన్: ఖమ్మంలోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అదృశ్యమైన ఘటనపై ఆమె తండ్రి ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసినట్లు ఖమ్మం అర్బన్ సీఐ భానుప్రకాశ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెంకు చెందిన విద్యార్థిని ఖమ్మంలో ఇంజనీరింగ్ చదువుతోంది. ఇంటికి వెళ్లడానికి తండ్రితో ఫోన్ చేయించి అనుమతి తీసుకున్న ఆమె బయటకు వెళ్లినా ఇంటికి చేరలేదు. దీంతో ఆమె తండ్రి అన్నిచోట్ల ఆరా తీసి ఫలితం లేక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మరిపెడ: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. మరిపెడలో వ్యవసాయ సహకారం పరపతి సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.500ల బోనస్‌తో కలిపి ఇస్తుందన్నారు. రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని ఆయన సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, తాజుద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, అప్సర్, అంబరీషా, రాంలాల్, రవికాంత్, నరేష్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పరశురాములు, తహసీల్దార్ సైదులు, వ్యవసాయ శాఖ అధికారులు, బొల్లెపల్లి నరేష్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర: రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చిన్నవంగర పరిధిలోని ఎల్బీతండాలో వాసవి కాటన్ ఇండస్ట్రీస్‌లో సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడారు. దళారులను నిమ్మి మోసపోవద్దని, తేమ శాతంను బట్టి పత్తికి



మరిపెడ: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

గిట్టుబాటు ధర నిర్ణయించబడుతుందని అన్నారు. రైతులు తేమ శాతం తక్కువ ఉండేల చూసికొని క్వింటాకు రూ.7,521 మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మండల అధ్యక్షుడు సురేష్, బానోతు గోపాల్, రంగు మురళీ, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం

తొర్రూరు రూరల్: రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కర్కాల గ్రామంలో పీఏసీఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటి చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌రావుతో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటి సీఈఓ మురళీ, ఆనంద్, సంతోష్, సోమరాజశేఖర్, మేరుగు మల్లేశంగౌడ్ పాల్గొన్నారు.

వ్యాపారులు భాగస్వాములు కావాలని



పెద్దవంగర: పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు: అభివృద్ధి కార్యక్రమాల్లో వ్యాపారులు భాగస్వాములు కావాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆర్ఎస్ లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించారు. నూతన అధ్యక్షుడు మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి తల్లాడి హీరాధర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్‌లు ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేడు మారుతున్న వ్యాపార ధోరణలను తట్టుకునే విధంగా తమ వ్యాపారాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఛాంబర్ ప్రతినిధులు విద్యాప్రకాశ్, పెరుమాండ్ల చక్రపాణి, చలువాది సత్యనారాయణ, గుండాల నర్సయ్య, తదితరులు పాలొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలి

● ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల: పార్టీ కార్యకర్తలు గ్రూపులను పక్కన పెట్టి పార్టీ బలోపేతం కోసం కలిసికట్టుగా పనిచేసి రానున్న పంచాయతీ ఎన్నికల్లో పార్టీ సత్తాను చాటాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. సోమవారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో రూ.1.50కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించేందుకు సబ్‌స్టేషన్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. అనంతరం సీడీఎఫ్ నిధులు రూ.15లక్షల వ్యయంతో నిర్మించే ముల్కనూరు, పోచారం, సేరిపురం గ్రామాల్లో 3 సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, జిల్లా నాయకుడు గుండా వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్‌లాల్, మాజీ ఏఎంసీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మండా రాముగౌడ్, కట్టా శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీయడానికి క్రీడలు దోహదం

● జోనల్‌స్థాయి క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మరిపెడ: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో భద్రాద్రి జోన్ 10వ జోనల్ స్థాయి క్రీడోత్సవాలకు మెదటి రోజు శ్రీకారం చుట్టారు. ఈ క్రీడోత్సవాలను ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాలు ప్రారంభించారు. విద్యార్థుల చేత గౌరవ వందనం స్వీరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, వంటికొమ్ము అప్పారావు, సుధాకర్, గంధసిరి అంబరీష, పానుగోతు రాంలాల్, అఫ్జల్, ఉషశ్రీ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

మరిపెడ రూరల్: పేద పిల్లలు చదువుకుంటున్న



మరిపెడ: జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

ప్రభుత్వ బడి అభివృద్ధికి దాతలు అందించిన సహకారం ఎంతో అభినందనీయమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. మండలంలోని చిల్లంచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య చొరవతో రూ.2,2500 విలువైన 18బెంచీలు, వాటర్ ప్లాంట్, ఫ్రిడ్జి, పోడియం బహూకరించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం మంద జయ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు రామసహయం శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గాదె అశోక్‌రెడ్డి, తహసీల్దార్ సైదులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

దంతాలపల్లి: ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని కిసాన్ పరివార్ సీఈఓ వివేక్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో సోమవారం పాఠశాల హెచ్ఎం వేణుమాధవరెడ్డికి పాఠశాల అభివృద్ధి కోసం రూ.40వేల చెక్కు అందించాడు. సుమారు రూ.60వేల విలువ గల పాఠశాలకు అవసరమైన ఫ్యాన్లు, తదితర వస్తువులను 10 రోజుల్లో అందిస్తామని తెలిపారు. అనంతరం మండలంలోని బీరిశెటిగూడెం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి భూమిపూజ చేశారు.

దాతల సాయం గొప్పది

చిన్నగూడూరు: దాతల సహకారం ఎంతో గొప్పదని ఎంఈఓ రవికుమార్ అన్నారు. మండలంలోని జయ్యారం ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు హెచ్ అంజయ్య దాతలు అందించిన బెల్టులను సోమవారం పంపిణీ చేశారు. జయ్యారం ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడు పృథ్వీరాజ్ తన స్నేహితులైన అల్లు సత్యప్రశాంత్, వడ్లమని వెంకటేష్‌ల సహకారంతో విద్యార్థులకు బెల్టులు బహుకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉషశ్రీ, ఉపాధ్యాయులు తేజోన్నత రెడ్డి, సంపత్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

నెల్లికుదురు: రైతులు వరిధాన్యం సేకరించే విషయంలో రైతులకు అవగాహన కల్పిస్తు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కోడిచింతల రాజు సూచించారు. స్థానిక తహసీల్ కార్యాలయంలో సోమవారం మండలస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ షేక్ యాస్మిన్, ఏఈఓలు పాల్గొన్నారు.

జాతీయ విద్యా దినోత్సవం



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న శ్రీనివాస్



డోర్నకల్: మాట్లాడుతున్న సీఐ రాజేష్

మహబూబాబాద్ అర్బన్: మౌలానా అబుల్ కలామ్ అజాద్ ఆశయాలను సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులపై దృష్టి సారించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ అధికారి బి.శ్రీనివాస్, జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మదార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో సోమవారం మైనార్టీ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికినివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రహీం హుస్సేన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో అనిల్ కుమార్, అధ్యాపకులు మసూద్ అహ్మద్, సాంబశివరావు, సుమన్, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజు, సంతోష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక మైనారిటీ గురుకుల బాలికల కళాశాలతోపాటు మైనారిటీ బాలికల పాఠశాలలో వేర్వేరుగా మైనారిటీ వెల్ఫేర్ డేతోపాటు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ బి.రాజేష్, ఎస్సై గడ్డం ఉమ, ప్రిన్సిపాల్ స్వప్న, కౌన్సిలర్ పర్వీన్ సుల్తానా, కాంగ్రెస్ నాయకులు కాలా సుమేర్‌చంద్‌జైన్, ఖాదర్‌బాబా పాల్గొన్నారు.

గార్ల: గార్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివాలయాల్లో భక్తుల సందడి

గూడూరు: మండల కేంద్రంలోని సనాతన శివాలయంలో శివకేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా ఆధ్యాత్మిక శోభ కనిపించింది. పూజారి సతీష్‌పాండ్యే ఆకాశ దీపారాధన పూజలు చేయగా, భక్తులు శివనామస్మరణతో ఆకాశదీపాన్ని ధ్వజస్తంభం పైకి ఎత్తి వేడుకున్నారు.

మహబూబాబాద్ రూరల్: కార్తీక మాస పూజా వేడుకల్లో భాగంగా మండలంలోని కంబాలపల్లి గ్రామంలో గల సుప్రసిద్ధ చరిత్ర కలిగిన శ్రీరాజరాజేశ్వర స్వామివారి దేవాలయంలో సోమవారం రాజన్నకు ఆలయ ప్రధాన అర్చకులు అనుగోజు లోకేశ్వర చార్యులు విశేషంగా తైలాభిషేకం నిర్వహించారు.

డోర్నకల్: కార్తీకమాస సోమవారాన్ని పురస్కరించుకుని డోర్నకల్‌తో పాటు మండలంలోని పలు



గూడూరు: పూజలో పాల్గొన్న భక్తులు

గ్రామాల్లోని శివాలయాల్లో సందడి నెలకొంది. డోర్నకల్ సమీపంలోని మున్నేరువాగులో తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో కార్తీక స్నానమాచరించి వాగు ఒడ్డున ఉన్న శివాలయంలో పూజలు నిర్వహించారు.

రూ.12వేల జీవనభృతి ఇవ్వాలి

కేసముద్రం: రాష్ట్రంలో వ్యాప్తంగా ఉన్న 60లక్షల మంది వ్యవసాయ కూలీలకు రూ.12వేల జీవన భృతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముజంపల్లి వీరన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 25వ తేదీ నుంచి 30వరకు చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలను, డిసెంబర్ 2న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య, జానకిరాములు, ఎల్లన్న, పైండ్ల యాకయ్య, జక్కుల యాకయ్య, వెంకన్న, సుందర్, యాకుబ్, సైదులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

వ్యవసాయ కూలీలను ఆదుకోవాలి

నెహ్రూసెంటర్: వ్యవసాయ కూలీలు, కార్మికులకు జీవనభృతి రూ.12వేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముంజంపల్లి వీరన్న డిమాండ్ చేశాడు. వ్యవసాయ కార్మికులు, కూలీల పక్షాన పోరాడనున్న కార్యక్రయాలపై ధర్నా పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు గ్రామాల్లో ప్రచారం, 25నుంచి 30 వరకు ఆందోళన కార్యక్రమాలు, డిసెంబర్ 2న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బండపల్లి వెంకటేశ్వర్లు, ఉమ్మగాని సత్యం, ఆలకుంట్ల కొమురయ్య పాల్గొన్నారు.

నకిలీ జర్నలిస్టులపై చర్య తీసుకోవాలి



ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న జర్నలిస్టులు

మహబూబాబాద్ రూరల్: నకిలీ జర్నలిస్టులపై చర్య తీసుకోవాలని కోరుతూ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌కు జర్నలిస్టులు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. జిల్లాలో ఇటీవల కొంతమంది కనీసం సంస్థ ఐడీ కార్డు కానీ, అక్రిడిటేషన్ కానీ లేకుండా వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు అంటించుకుని, ప్రజలను, అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చాయని జర్నలిస్టులు పేర్కొన్నారు. గ్రూపుల్లో తప్పుడు ప్రచారం చేస్తూ ఏదో ఒకవిధంగా లబ్ధిపొందుతూ జర్నలిస్టు విలువలను దిగజార్చుతూ కొంత మంది పబ్బం గడుపుతున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో జర్నలిస్టులు మహేష్, రమేష్, ప్రవీణ్, కార్తీక్, ఉదయ్ ధీర్, చందు, శ్రీను, మురళీమోహన్, రవీంద్రాచారి, సతీష్, గోపి ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

గూడూరు: గూడూరు శివారు వడ్డెరగూడెంకు చెందిన సూర వెంకన్న, చెంద్రుగూడెంకు చెందిన దుర్గాల పావని అనే నిరుపేదలకు ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో వచ్చిన రూ.50వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొమ్మాలు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, రాసమల్ల యాకయ్య అందించారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలి

కేసముద్రం: సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఉపాధ్యాయులపై ఒత్తిడిని తగ్గించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి వెంకట్రాంనర్సయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీఓకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సురేందర్, నర్సింహరాజు, ప్రణయ్, నర్సయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

నెల్లికుదురు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వదిలిపెట్టేది లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నైనాల గ్రామం నుంచి సీపీఎంలో చేరారు. కార్యక్రమంలో కార్యదర్శి తిలక్ బాబు, బాబు గౌడ్, సైదులు పాల్గొన్నారు.

సంచార జాతులను అవమానిస్తే ఊరుకోం

తొర్రూరు: సంచార జాతులను అవమానించేలా ఎవరు మాట్లాడినా ఉపేక్షించబోమని సంచార జాతుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి భూపతికుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలో సోమవారం సంచార జాతుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాపయ్య, యాకయ్య, రాజులు పాల్గొన్నారు.

ముగ్గురి బైండోవర్

డోర్నకల్: మండలంలోని బొడ్రాయితండాకు చెందిన ముగ్గురిని మహబూబాబాద్ ఎక్సైజ్ పోలీసులు సోమవారం తహసీల్దారు ఎదుట బైండోవర్ చేశారు.

పాఠశాలలో ఎల్ఈడీ స్క్రీన్ ధ్వంసం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని జమాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు ఎల్ఈడీ స్క్రీన్ ధ్వంసం చేయగా హెచ్ఎం సమ్మెట వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వి.దీపికరెడ్డి సోమవారం రాత్రి తెలిపారు.

కలెక్టర్‌పై దాడి దారుణం

మహబూబాబాద్: వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై కొంత మంది రైతుల పేరుతో దాడి చేయడం దారుణమని వారిపై చర్య తీసుకోవాలని టీజీఓ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫీ, టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనతో డిమాండ్ చేశాడు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

డోర్నకల్: బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తెలిపాడు. స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్‌లో సోమవారం కార్యకర్తలతో కలిసి టీస్టాల్ వద్ద టీ తాగి సందడి చేశాడు.

టై, బెల్టుల అందజేత

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1981–82 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు సోమవారం విద్యార్థులకు టై బెల్టులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రూపారాణి, పీఈటీలు కొమ్మురాజేందర్, ప్రణయ్, యాకయ్య పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

తొర్రూరు: రైతులకు విత్తనాలు అధిక ధరలకు విక్రయించినా, కాలం చెల్లిన మందులు అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ భాస్కర్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ఎరువులు, విత్తన దుకాణాలను సోమవారం ఏఓ తనిఖీ చేశారు.

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి

తొర్రూరు: గర్భిణులు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని తొర్రూరు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులకు పోషకాహార వితరణ కార్యక్రమం చేపట్టారు. దంత వైద్యురాలు మీరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కార్యక్రమాన్ని నిర్వహించారు.

పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి

గార్ల: సేరిపురం పంచాయతీ పోడు భూముల రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి డీటీ జర్పుల సుధాకర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సక్రు, తాటి రాజయ్య పాల్గొన్నారు.

అభినందనలు

కురవి: మండలంలోని నేరడ గ్రామంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని బి.బిందు రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడకు ఎంపికైంది. సోమవారం పీడీ ఐనాల సురేష్ సోమవారం అభినందించారు.

చిన్నారిని ఢీకొట్టిన బైక్

మరిపెడ రూరల్: ఇంటి ముందు ఆడుకుంటున్న ఓ పసివాడిని బైక్ బలంగా ఢీకొట్టగా గాయాలయ్యాయి. ఈ సంఘటన మరిపెడ మండలం తాళ్లఊకల్ శివారు చాప్లతండాలో సోమవారం చోటు చేసుకుంది. చాప్లతండాకు చెందిన గుగులోతు గణేష్, యమున దంపతుల చిన్న కుమారుడు విఘ్నేష్ (3) ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో అదేతండాకు చెందిన మోహన్ అనే యువకుడు బైక్‌పై స్పీడ్‌గా వచ్చి విఘ్నేష్‌ను బలంగా ఢీ కొట్టాడు. తలకు, కాలకు తీవ్రగాయాలు కాగా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయంపై మరిపెడ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాలుడి తల్లిదండ్రులు తెలిపారు.

హెల్త్‌క్యాంపు అడ్డగింత

మరిపెడ రూరల్: కార్మిక వెల్ఫేర్ బోర్డులో నిధులు కాజేయడానికే ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీలను హెల్త్ క్యాంపులను ప్రోత్సహిస్తుందని, ఈ హెల్త్ క్యాంపులతో కార్మికులకు ఒరిగేది ఏమిలేదని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య అన్నారు. సోమవారం మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో సీఎస్‌సీ హెల్త్ కేర్ వారు లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి హెల్త్ పరీక్షలు పేరుతో ఐడీ నంబర్లను రికార్డు చేసుకోవడాన్ని భవన నిర్మాణ కార్మికులు అడ్డుకున్నారు. కార్యక్రమంల జినక జామూర్తి, జినక సైదులు, ఎర్ర వెంకన్న, జె.రాములు, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల సీమపంలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం పటికను డోర్నకల్ పోలీసులు పట్టుకున్నారు. డోర్నకల్ ఎస్సై వంశీధర్ సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. కురవి మండలం లింబ్యాతండా నుంచి డోర్నకల్ మండలం లచ్చాతండా సమీపంలో కోళ్ల ఫారం వద్ద అప్పి ఆటోలో తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా ఆటోలో 10క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కేజీల పటిక పట్టుబడినట్లు తెలిపారు. బెల్లం, పటిక ఆటోను స్వాధీనం చేసుకొని అజ్మీర దేవ్‌సింగ్, వాంకుడోత్ బాబు, భూక్యా నరేష్‌ను అరెస్ట్ చేయగా లింబ్యాతండాకు చెందిన ఆటో డ్రైవర్‌మాళోత్ వెంకటేష్, తేజావత్ వీరన్న పరారైనట్లు ఎస్సై తెలిపారు. మహబూబాబాద్‌కు చెందిన సురేష్ అనే వ్యక్తి వద్ద బెల్లం కొనుగోలు చేసి తండాలకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించామని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.